Estd. 1930. Reg. N. M. 3152.

సంపుటి — 19
సంచిక — 40
★
1—10—48
శుక్రవారం

# జమీన్‌రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిప్రతి 0-2-0 *

# మద్యపాన మహమ్మారికి మద్రాసు రాష్ట్రంనుండి వుద్వాసన



శాంత్యహింస సత్య సౌహార్ద్రతలకథ
ఎంతవరకుజరుగు నీజగాన
నంచగోచరుడయి నరయుచున్నాడు
అతనిబోధ, మనకు అమరగాధ.

1937 అక్టోబరు 1 వ తేది రాజాజీ సారథ్యంలో సేలంజిల్లాలో అమలు పెట్టిన మద్యపాన నిషేధచట్టం, పన్నెండు సంవత్సరాల అనంతరం రాష్ట్రమంతటా యీనాటికి వ్యాపించి, యీ దుష్టగ్రహాన్ని చెన్నరాష్ట్ర సరిహద్దుల దాటిస్తున్నది.

• • •

యుగయుగాలుగా మానవజాతిని వశ్యం చేసుకొని, వారి వెర్రిచేష్ట వికటాట్టహాసంతో పైశాచిక నృత్యం చేస్తూ, ఎన్నో కుటుంబాలను హరించి, ఎందరో మానవుల ఉల్లాసాల సమస్తం అగ్నిహోత్రం గురి చేసి వారిని వానాహింసలపాలు చేసి, మానవ పవిత్రతనే మంటకలిపిన యీ తాగుబోతు మహమ్మారి అక్టోబరు 1 వ తేది 12 గంటలకే మనరాష్ట్ర పొలిమేరలనుండి వుద్వాసన గావింపబడుతున్నది.

• • •

మానవజాతి, ముఖ్యంగా పేదజాతి పతనానికి కారణభూతమైన యీ మద్యపాన నిషేధోద్యమ ఆందోళనకర్త పూజ్య బాపూజీయే. మహాత్ముని ఆశయసాధనకు. అజ్ఞానాంధకారంలో దిక్కు తెలియక యీ పిశాచికి గులాములై, దారిద్ర్యం కటికపస్తులతో దంపి, ఉన్న వళ్లు గుల్ల చేసుకొంటున్న పేద కర్షక కార్మిక జనాల నుద్ధరించను రాజకీయ ప్రభుత్వం, యావద్భారతదేశాన ఆదర్శప్రాయంగా మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో మాత్రం యీ నిషేధాన్ని ప్రవేశపెట్టింది. యుద్ధంమూలంగా కాంగ్రెస్ మంత్రాంగాలు పదవుల విసర్జించాయి. దానితో యీ ఉద్యమం వెనుకబడింది. ప్రజాశక్తుల నడుములకు ధనసంపాదన, ప్రజలను మానసికంగా దుర్బలులను గావించుటద్వారా స్వాతంత్ర్యోద్యమాన్ని దెబ్బతీయ పాలకులకు బ్రిటిష్ సామ్రాజ్యవాదం, నిషేధించబడ్డ జిల్లాలలోగూడా తిరిగి ప్రవేశపెట్టింది.

• • •

1946 లో తిరుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు దీనికి మోక్షం కలుగలేదు. ప్రకాశం మంత్రివర్గం ఒకేసారి 8 జిల్లాలలో ప్రవేశపెట్టి, మూడు సంవత్సరాలలో యీ నిషేధాన్ని పూర్తిచేయ సంకల్పించింది.

• • •

ప్రకాశం మంత్రివర్గం పతనమైనా తర్వాత వచ్చిన రెడ్డియార్ మంత్రివర్గం గతసంవత్సరం అక్టోబరు 2 వ తేది మరి 8 జిల్లాలలో ప్రవేశపెట్టింది. ఈ సంవత్సరం మిగిలిన మద్రాసునగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, చెంగల్పట్టు, దక్షిణార్కాడు, రామనాడ్, తిరునల్వేలి జిల్లాలలో ప్రవేశపెట్టవలసి వున్నది. కాని దేశ ఆర్థికస్థితి దృష్ట్యా యిది అమలుకు రాదేమోనని అనుమానపడ్డారు. మంత్రివర్గం వచ్చే సంవత్సరానికి వాయిదావేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. కాని కాంగ్రెస్ కార్యవర్గం పట్టుదలతో నిషేధానికే మంత్రివర్గం పూనుకొనేలోగా కేంద్రప్రభుత్వం అడ్డంవచ్చింది. అధికమైన ద్రవ్యోల్బణ దృష్ట్యా దీన్ని, జమీందారీరద్దుబిల్లును ఆపుచెయ్యమన్నారు. ఈవిషయంలో మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ చిత్తశుద్ధిని మెచ్చుకోవాల్సివుంది. ఈపాటి నష్టిరావిడి సొమ్ముతో మన ఆర్థికలోటును పూడ్చుకొనేకంటే మరితర విధంగా పూడ్చుకోవచ్చునే అభిప్రాయాన్నాయన వెలిబుచ్చారు. నిషేధానికే

—కొరవ మొదటి కాలంలో

నిర్ణయించారు. దీనికి అందరు సంతోషిస్తారు. పార్టీవివక్షతలేకుండా అందరు సహకారమిస్తారు.

• • •

ఈనిషేధపుప్రశ్న ఈనాటిదిగాదు. 1920 ప్రాంతాలనుంచే కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రధమస్థానాన్ని పొందింది. వందలు వేలు దేశసేవకులను లాఠీ దెబ్బలకు, జైలువాసాలకు గురిచేసింది. జస్టిస్ మనుషులుగూడా నిషేధాన్ని అమలుపరచడం అవసరమని అంగీకరించారు. 1928లో మద్రాసులెజిస్లేటివ్‌లో మద్యపాననిషేధపుబిల్లు రెండుసార్లు ప్యాసయింది. నంబుదిరులైన జమీందార్ల హంగవలన కాగితాలమీదనే వుండిపోయింది. నేడు వారి పతనంతోపాటు దీనిపతనము జరుగుతున్నది.

మా పాకిస్థాన్ జాబు
3.వ పేజీలో

జయలక్ష్మి మిలిటరి హోటల్

మీ తృప్తికి
మీ ఆరోగ్యానికి
మీ ఆనందానికి ★ మా అతిధులుగా రాండి. ★


మనసారా మిమ్మాదరించి కమ్మని భోజనం స్వంతంగా వడ్డిస్తాను.

—మీ హితచింతకుడు,
శంకరం రామమూర్తి

గమనించు: హోటలు యిప్పుడు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎదుట పూర్వపు హిందూ మహాసభ ఆఫీసువుండిన యింట్లోకి మారింది.

# ★ చిలకలూరిపేటలో కాంగ్రెస్ సేవాదళ శిక్షణ శిబిరం ★

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ బోర్డు ఆధ్వర్యాన



★★★


స్వాతంత్ర్యం సంపాదించకముందే, లక్ష్యసిద్ధిరాజ్యాన్ని విడుపుకోవడం. శాంతిభద్రతలు నెలకొల్పుకోని ముప్పై కోట్ల భారతీయులు స్వేచ్ఛాజీవనాన్ని ప్రతిపాదించడం దుస్తరమైపోయింది. ఉత్తర భారతదేశంలో మతావేశంతో జరిగిన మానవహత్యలు: స్వేచ్ఛా స్వాతంత్ర్యహక్కుల పేరుతో రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకొటంకు కమ్యూనిస్టులు చేసిన అరాజకాలు; తిండికరువు, గుడ్డయిబ్బందితో ఆహారావాలు చేసిన పేదజనాం ఆర్తనాదాలుగూడా వినిపించుకోకుండాపూర్తి విరోధకంగా దేశవ్యాపితంగా జరిగిన సమ్మెలు, నిన్న మొన్న నైజాం సరిహద్దుప్రాంతాల్లో జరిగిన హత్యలు, దోపిడులు, యివన్నీ ఒక్కసారి స్మరణకు తెచ్చుకొంటే వీటన్నిటినుండి దేశాన్ని రక్షించి, ప్రజలనుకాపాడను స్వచ్ఛంద సేవాదళాలు ఎంతవసరమైంది గుర్తించగలం.

ఈ పరిస్థితులన్నిటిని పరిశీలించే భావికాలంలో దేశాన్నెదుర్కొనవలసిన ఎలాటి విపత్తులనైనా అరికట్టడంకు గ్రామగ్రామాన సుశిక్షితమైన స్వచ్ఛంద సేవాదళం నెలకొల్పడం అవసరమని అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గం అభిప్రాయపడింది. ఆవిధంగా సేవాదళం స్థాపన కుపక్రమించమని అన్ని రాష్ట్ర సంఘాలను గతవత్సరంలో ఆదేశించింది. ఆ ఆదేశాన్ని భారతదేశంలోని అన్నిరాష్ట్రకాంగ్రెస్ సంఘాలకంటే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం ముమ్మందు అచరణలో పెట్టింది.

రాష్ట్రకాంగ్రెస్ సంఘానికి అనుబంధంగా సేవాదళ బోర్డును సర్దార్ గౌతులచ్చన్న గారాధ్వర్యాన ఏర్పరచింది. లచ్చన్నపట్టుదల, కార్యదీక్షతో విశాఖజిల్లా పలాసాలో 100మందియువతీ, యువకులకు మిలిటరీ శిక్షణయిప్పించారు. అప్పుడు శిక్షణపొందినవారు 40 కేంద్రములలో వెయ్యిమందికిపైగా వలంటీర్లను తయారుచేశారు. ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ ఈకృషిని పండిట్ నెహ్రూ విశాఖలో మెచ్చుకొన్నారు.

రెండవ శిక్షణ శిబిరము మొన్న 14 నేది గుంటూరు జిల్లా చిలకలూరుపేటలో ఆచార్య రంగాగారిచే ప్రారంభింపబడి శ్రీ దావిన మల్హరావుగారి ప్రత్యేక పర్యవేక్షణలో జయప్రదంగా జరుగుతున్నది. శిబిరంలోని వలంటీర్లకు మిలిటరీశిక్షణేగాక రాజకీయ విషయాలు చెప్పబడుతున్నాయి. ఇలాటి నిర్మాణాత్మక కార్యక్రమాలు ఉపక్రమించిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎంతో అభినందనీయమైంది. దీనికి ప్రజలు ఎక్కువగా తోడ్పడితే గాంధీజీ ఆశయసాధనకు పుర్వేగంతో నడుగెత్తగలదని మనం ఆశించవచ్చు.

కాంగ్రెస్ సేవాదళం ఆశయాలనుగూర్చి లచ్చన్నగారభిప్రాయమిది. "కాంగ్రెస్ సేవాదళము నిర్దిష్టమైన కార్యక్రమంతో నిర్మాణం గావించబడుతున్నది. జాతీయకాంగ్రెస్ సిద్ధాంతాలపై బాపూజీ శాంతి అహింసల నాదర్శంగాగొని దేశపుప్రజలందరిలో క్రమశిక్షణ కట్టుబాట్లు సంపాదించుటద్వారా పౌర జీవితం అను న్యాయసమ్మతమైన హక్కు బాధ్యతలను గుర్తింపజేయుట ద్వారా ధర్మరాజ్య సృష్టికి నిర్మాణము గావింపబడుచున్నది. అశాంతి సమయాల్లో బాపూజీ జీవితాదర్శాలను నిరవాదర ప్రభుత్వ కార్యకలాపాలలో సహకరించుట ద్వారా శాంతిభద్రతలను కాపాడుటకు ముందుకువస్తుంది. దేశంలో మూలమూలల వాడవాడల జాతీయ కాంగ్రెస్ నాయకత్వాన బాపూజీ అమరసందేశాలను అందజేయుటయే కాంగ్రెస్ సేవాదళకార్యక్రమము"



1947 ఏప్రెల్‌నుండి మూడు మాసాలు పలాసాలో జరిగిన సేవాదళ ఆఫీసర్ల శిక్షణ శిబిరంలో శిక్షణపొందిన వలంటీర్లు, రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు.

## మా పాకిస్థాన్ జాబు

['జమీన్‌రైతు' ప్రత్యేక విలేఖరి]

★

పాకిస్థాన్ రాజధాని కరాచీనగరపు నేటివ్యవహారం వర్ణిస్తే వినడానికి హృదయవిదారకంగా వుంటుంది. కరాచీ, సింధులోని హైదరాబాద్‌నుండి హిందువులు తరలిపోవడంతో అది కళాకాంతులులేక నిర్జీవమై యున్నది.

కరాచీలో యిప్పుడు హిందువులచే నడపబడే ఒక్క రేషన్‌షాపులేదు; గుర్రెక్కారుకాకి దప్పరించేందుకి ఒక్క హిందూ కాఫీహోటల్‌లేదు; ఒక్క గుర్రపుబాగచిప్పను ఒక హిందూ బీడీదుకాణం గూడా లేదు. ఒక సెలూనుగాని, ల్యాండ్రీగాని; చెప్పులంగడిగాని ఒక్కటిలేదు. ఇందుకుతు కరాచీలో వారికి ప్రాబల్యమే వశించింది. వివిధవృత్తులలోవుండే యిద్దరు డాక్టర్లు, కొంతమంది వకీళ్ళు, ఒక శిల్పి మిగిలివున్నారు. ప్రభుత్వంలో యితర చోట్ల ఏ కొద్దిమందో ఉద్యోగం చేస్తున్నారు. స్మశానవాటికకు ఒక శవాన్ని మోయుటకుగూడా నలుగురు హిందువులను సంపాదించడం దుర్లభమే. మొత్తం అయిదులక్షల జనాభాలో, మూడులక్షలు హిందువులున్న కరాచీలో నేడు కొన్నివేలమంది గూడా కనపడరు. ఆ వున్నవారుగూడా జిన్నాటోపీలతోనో. పెషావరి సల్వార్లతోనో. ఆలీఘర్ షెర్వానీలతోనో. లేకపోతే కాబూలీ దుస్తులతోనో కరాచీ వీధులలో అనాథలుగా ప్రత్యక్షమవుతుంటారు.

ప్రాగ్దేశంలో అందానికి ప్రసిద్ధికెక్కిన కరాచీ నగరం కాందిశీకుల వారిగా వచ్చినట్లు నిర్బంధంగా రోడ్డు ప్రక్కలంతా ఆక్రమించుకొన్నందువల్ల నగరం పరమఅసహ్యంగా వుంది. నగర ఆరోగ్యం కాల దొందు. తోటలు నిర్జీవంగా, నగరం పెంట దిబ్బలాగ కనపడుతున్నది.

పాకిస్థాన్‌రాజధాని శీఘ్రంగా డాక్టర్ నగరంగా తయారవుతున్నది. [illegible] తనాలు: రోడ్లలో బహిరంగ [illegible] ప్రభుత్వ [illegible] సాగిస్తున్నాయి అందువల్లే ఏమో కేంద్ర ప్రభుత్వం పోలీస సిబ్బందిని అధికంచేసింది.

[illegible]

ఎంతఅన్యాయంగా వుండేది. మీకేతెలియగలదు.

ఈమధ్యపట్టపగలు పబ్లిక్‌రోడ్డులో గుడ్డలవ్యాపార కేంద్రమైన [illegible] హోగనుగా వస్త్రాలు ధరించిన ఒకముస్లిం యువకుడు అదారివపోతున్న ఒకస్త్రీయా యువతిని బలవంతంగా పట్టుకొన్నాడు. ఆయువతి సహాయానికి బిగ్గరగా అరిచి [illegible] సమీపించి వారించుటకు ఎవ్వరికీధైర్యం చాలకపోయింది. ఇతరో పుగర్నాయిక్ పోలీసువచ్చి అరెస్టుచేసింది. [illegible] అతన్ని బైల్‌పై విడుదలచేశారు!

నేరాలుఅత్యధిక మవుతున్నందున నగరంలోని [illegible] నిర్మూలించమని ప్రభుత్వం ఆజ్ఞాపించింది. [illegible] నేరాలుతెమ్మనంతో [illegible] అందులో [illegible] వచ్చిన ముస్లిం కాందిశీకులకు కొందరికి మత్తు [illegible] ఆహారమిస్తున్నారనే నేరంపై మొన్న ఒక [illegible] ముస్లింగ్యాంగును

కొంప 8-వ పేజీలో—

అక్టోబరు 2

★

అభినందనాలు

అభిమానులకు

ఆదరణులకు

ఆగమనులకు

అనుభావ్యులకు

మిత్రులకు, అనుగు పాత్రులకు

వార్షికోత్సవ దినమున

మా అభినందనాలు

వెంకటగిరి హోల్

ట్రంకురోడ్డు — నెల్లూరు

# జమీందారీ రద్దు బిల్లు

## శాసనసభా చర్చలు — మా సమీక్ష

(గతసంచిక తరువాయి.)

### తాతాచారిగారు

1935 యినాములు తొలగించినందుకు కొశేసం మయా త్వరలోనే యినాములగూర్చి మంత్రిగారు బిల్లు తెస్తారన్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చిరి."

తాతాచారిగారు మొదటినుండి యీబిల్లుకు అనుకూలంగానే యున్నారు. ఎన్ని చెప్పినా యినాములను యీబిల్లునుండి తొలగించడంమాత్రం అన్నివిధాలా ఆక్షేపణీయమే. చివరకి బిల్లు 'రొట్టె'గాకుండా 'ఒరిపె'గాకుండా 'రొంపె' అయి కూర్చున్నది.

### గౌతు లచ్చన్న

"జమీందారీలు రద్దగుచున్నవేగాని రైతులకు కలిగే లాభమేమీ లేదు. రైతులకు—ఇనాందార్లకు వివాదాలసృష్టికే యీ బిల్లు తోడ్పడుచున్నది. ఇనాందార్లవల్ల యీబిల్లు ఇంత ఆలస్యమైనది. సాగుచేసుకొనుచున్న రైతులను భూమినుండి తొలగింపకుండా త్వరలోనే యినాములశాసనం గూడా తేవలయునిరి.

లచ్చన్నఅన్నట్లు ఆలస్యం కావడంవల్ల జమీందార్లుమేలుకొని తమకనుకూలమైన మార్గాలను చూచుకున్నందువల్ల సెలక్టుకమిటీలో బిల్లు రూపం మారినందువల్ల, ఇనాములు తొలిగినందువల్ల రైతులకు కలిగేలాభములు మాత్రం నానాటికి క్షీణిస్తున్నవనేమాట మాత్రం తథ్యము.

### ప్రకాశంపంతులు

వీరు మాట్లాడుతూ కాంగ్రెసు హైకమాండు తో క్యాన్నిగూర్చి చాలా తీవ్రంగా విమర్శించిరి. ఈబిల్లు ప్రజలకనుకూలంగా తయారుకాలేదని హైకమాండు అభిప్రాయప్రకారం జమీందార్లను రద్దుచేయుటకు ముందు వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధిచెందచేయడం జరగలేదనీ, నష్టపరిహార విషయంగూడా మన పరిస్థితులకు తగినట్లుగాకుండా నిర్ణయించ బడిందనీ మార్షిర్యాంకు నివేదికను అలక్ష్యం చేశారనీ, ఇనాములను మినహా యించాలనీ, "నేను మొనటచెప్పితే వాకిష్టంలేదని నామీద అపవాదం వేశారు. మొదట తక్కువపరిహారంచెప్పి తర్వాత ఎక్కువపరిహారం యివ్వవలసినట్లు చేసేవరకు హైకమాండువారివద్దకు వెళ్ళాను అనలు బిల్లుకు సెలక్టుకమిటీ పవరణలకు సంబంధంలేకుండా పోయింది. ఈ బిల్లును యీవిధంగా ఆమోదించడం మంచిదిగాదు."

ప్రకాశంగారన్నట్లు హైకమాండు ఒకమాటు సౌలభ్యం కాగానేపుంటుందిగాని శీల క్షిణం తోక్కం బుచ్చుకోవడం మాత్రం, అనర్థదాయకం. ఇక్కడ ప్రజాప్రతినిధులకోరేది ఒకటైతే, అక్కడ హైకమాండు సూచించేది మరొకటిగా వుంటున్నది. కావున యిక్కడ ప్రజాప్రభుత్వమన్నది ప్రజలయిష్టప్రకారంనడువవలెనా హైకమాండు యిష్టప్రకారం నడుచుకోవలెనా! అనేది ముఖ్యప్రశ్న. ఈ కారణంతో యీ రాష్ట్రప్రభుత్వం అప్రతిష్టపాలౌతున్నది. ఈ విషయంలో ప్రకాశంగారివాదం బాగున్నది. కాని హైకమాండు చెప్పినట్లు తానువినలేదుగాని, ప్రజా ప్రతినిధులు చెప్పినట్లు తానుమాత్రం విన్నాడా? గద్దెయెక్కేటప్పటికి అందరికీ యీ తెగులు వున్నదే. యినాముల విషయంలో వేరే విడదీయాలని తానెప్పుడోచెప్పినట్లు తాను చెప్తారు. కాని ప్రకాశంకమిటీ రిపోర్టులో యినాములకు వేరేశాసనంకావాలని చెప్పినప్పుడు తాను వేరేసూచనలేమీ చేయలేదు. తాను గత సంవత్సరం ప్రధానమంత్రిగావుండగా ఎస్టేటుల్యాండు రెవెన్యూబిల్లు తెచ్చినప్పుడైనా యినాములగూర్చి వేరేబిల్లు తీసుకరావాలనే మాట్లాడాడేగాని ఆనాడు గూడా అట్టి వేరేబిల్లును ప్రవేశపెట్టలేదు. యినాములనుగూర్చి యేవిధమయిన సంస్కరణలు కావలయునని అభిప్రాయ పడుతున్నాడో యీ క్షణానికికూడా బయటపెట్టడు. ఈ సందర్భములబట్టి గమనిస్తే యినాములను మినహాయించడమేగాక వాటికొక శాసనంఅవసరమని తాను అభిప్రాయపడుతున్నట్లు కొత్తగా అవకాశాలు లేవు. వ్యవసాయ సంస్కరణలు ముందుప్రవేశపెట్టి తర్వాత జమీందారీ రద్దుబిల్లు ప్రవేశపెడితే బాగుండేది అని సూచిస్తారు. పిచ్చివదిలితేగాని పెళ్ళిగాదు, పెళ్ళి అయితేగాని పిచ్చివదలదన్న సామెతగానున్నది. ముందు జమీందారీలను రద్దు చేయవలెనా? లేక ముందు వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టవలెనా? అనేది ప్రశ్న. జమీందారీలను రద్దుజేసినగాని ఏ వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టినా లాభంలేదు. అది అందరికీ తెలిసినవిషయమే. ప్రకాశంపంతులు ముందు పిచ్చివదిలించి పెళ్ళిచేస్తామంటాడు. దీనిలో ఆయన అభిప్రాయమంత సమంజసమైందికాదు, సెలెక్టుకమిటీనుండి వచ్చినబిల్లు వికృతరూపం దాల్చినమాట వాస్తవమే. దీనికి ఒక్క మంత్రివర్గమే కారణమని మేమనము. హైకమాండు, రెవెన్యూమంత్రి, సెలెక్టుకమిటీసభ్యులు, ముగ్గురూ బాధ్యులే. తనకవకాశమున్నప్పుడు చేయలేక, చేయక, యీనాడు పరాయివాళ్ళనెత్తిన నిందలువేయడం తేలికైనపని గదా!

కొరవ 7 వ పేజీలో—



కల్లుగారు రేపు గాంధీజయంతితో
యేగుచున్నవారు ఇచటనుండి
పేదవారినెత్తురు పీల్చివేసిందిరా
విశ్వదాభిరామ వినరరామా!

కమ్మని విందు

రుచిగల కూరలు — పరిశుభ్రమగు భోజనం.

తియ్యని కమ్మని తీపు మిఠాయి

కరం గరం కారపు బూంది, మెట్ పకోడా, మిన్నగు మిక్చర్, పన్నెలహారి.

కాఫీ, టీ, లను గమనించండి.

మీ యాగమనం మే మాశిస్తాము.

★ గోకుల విహార్ ★

ట్రంకురోడ్డు — నెల్లూరు.

## పుణ్యస్మృతి * *

—శ్రీ వై. వి. రమణారెడ్డి.

"మంగళమూర్తి! నీ మధుర
మంజుల మార్దవ కాంతిలోధనా
గాంగవదీనుతల్లి, విను
ఖంకర చారుతరంగ పీఠికా
భంగిమలోన తెట్టలయి
పారిన చిక్కని పాలుగోరి, మా
ఆగము పొంగచెత్తి, వేజ
యంబునుగాంచె స్వరాజ్యయుద్ధమున్"

"విదారిణమ్మగు జాతికిన్ నవనవోన్మే
షాంతరావాలతో
భద్రమ్ముల్ సమకూర్చి, యొత్తినలవత్
స్వాతంత్ర్య శంఖధ్వనుల్
యుద్రేకమ్ములకొల్లగొట్టి జగముల్
యూటాడగాజేసి, యా
విదారిమురారిను నీవె తాల్చితివిగా
నేడింక దిక్కెవ్వరో"

"బుద్ధుడవై ప్రబోధమున
ముష్కరజాతి విభేదపాలనా
పద్ధతి ముక్కముక్కలుగ
బ్రద్దలుగొట్టి, అహింస సత్య ధ
ర్మోద్ధరణార్థమై తనువు
నొడ్డితి వామతయజ్ఞ వాటికో
శుద్ధ దయాంతరంగ పరి
శోభితమూర్తి తపోధీయపేవలే"

"కలకలలాడు మా నగుమొ
గమ్ములు దుస్తరదుఃఖవేదనా
కలితములయ్యె: మా జనని
గర్భము చల్లని జంపకోతకో
ఆలజికిజెంది నీ మృతిని:
హస్తిపురమ్ము శ్మశానవాటిలో
వెలుగుమగాంచి వెర్రినది
విశ్వప్రపంచము ఒక్కగొంతుతో"

"ఏకల్యాణవిశుద్ధకాంతి కలితో
ద్వేగప్రబోధమ్ముకే
బాకాలూదెను సర్వలోకములు, ది
వ్యప్రేమమూర్తీ! అదే
బాకీపడ్డది, ఈజయంతికలన
వ్యాపారపారీణతల్
బాకీదీర్చవు, భారతాంబమతకా
పాటింపగా లేవిచో"

"ఏమధురమూర్తి హృదయంపుదేటి చలువ
సరస స్వాతంత్ర్యదివ్యసస్యప్రపూర్ణ
బంగరుంపంట పండించె భరతమాత:
ఆతడు మాగాంధితాత దయార్ద్రమూర్తి"

శ్రీ గౌరీశంకర్ కెమికల్ ఫార్మస్యూటికల్ వర్క్సు
(బెంగుళూరు సిటీ)
ప్రభుత్వమువారి లేబరేటరీనుండు పరీక్షింపబడి ఆమోదింపబడిన

త్రాణరాజ్

వెంకాయచెట్టునుండి తీయబడిన "సీరా"తో తయారైన మేటి టానిక్

మరియు

1 గర్భరాజ్, 2 ప్రసవరాజ్, 3 జ్వరరాజ్, 4 కాసరాజ్

ప్రభాత్ ఫార్మస్యూటికల్ సర్వీస్

152 కాపువీధి .... నెల్లూరు

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore.